చదువు
10
e-mail: edc@eenadu.in
హైదరాబాద్
ఈనాడు
బుధవారం మే 3, 2023

సముద్రయానంపై ఆసక్తి ఉందా?

సుదూర ప్రాంతాలకు చేసే వస్తు రవాణా మార్గాల్లో కీలకమైనది సముద్రం. పెద్ద తీరరేఖ ఉండటం మనదేశ ప్రత్యేకత. దీంతో పోర్టులు విస్తరిస్తున్నాయి. కొత్తవీ ఏర్పాటవుతున్నాయి. ఈ పరిణామాలన్నీ జలరవాణాను విస్తరిస్తున్నాయి. షిప్పింగ్ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి మేటి అవకాశాలు అందిస్తున్నాయి. ఈ రంగంలో ఆసక్తి ఉన్నవారికోసం ప్రత్యేక సంస్థలు, కోర్సులూ ఉన్నాయి. వాటిలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ ముఖ్యమైంది. ఈ సంస్థ ఇటీవల పలు డిప్లొమా, యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన విడుదల చేసింది.



షిప్పింగ్‌లో సుశిక్షితులను అందించడానికి కేంద్ర ప్రభుత్వం 2008లో చెన్నైలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీని నెలకొల్పింది. దీనికి నవీ ముంబై, ముంబై పోర్టు, కోల్‌కతా, విశాఖపట్నం, కొచిల్లో క్యాంపస్‌లు ఏర్పాటుచేశారు. వీటికి దేశవ్యాప్తంగా 17 అనుబంధ కళాశాలలూ ఉన్నాయి. ఈ సంస్థల్లోని కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ చూపాలి. వీటిని పూర్తిచేసుకున్నవారు కెప్టెన్, ఇంజినీర్, షిప్ బిల్డర్, డిజైనర్, పోర్ట్ మేనేజర్, లాజిస్టిక్స్ ఎక్స్‌పర్ట్.. పలు హోదాలతో ఉద్యోగాలు పొందవచ్చు.

భారత్‌లో 12 మేజర్, 200కు పైగా నాన్ మేజర్ పోర్టులు ఉన్నాయి. దేశం వెంబడి సుమారు 7500 కి.మీ. తీర రేఖ ఉంది. దేశ ఆర్థిక వృద్ధిలో సముద్ర రవాణా కీలక పాత్ర వహిస్తోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా నౌకాయానానికి ప్రాధాన్యమూ పెరుగుతోంది. తక్కువ ఖర్చుతో భారీస్థాయిలో సామగ్రిని జల మార్గం ద్వారా దేశాలు, ఖండాలు దాటిస్తున్నారు. ఇందులో నౌకలు, నిపుణుల పాత్రే కీలకం. ఈ విభాగంలో సేవలు అందిస్తున్న వారు ఆకర్షణీయ వేతనాలు పొందుతున్నారు.

ఇవీ కోర్సులు...

అండర్ గ్రాడ్యుయేట్

బీటెక్: మెరైన్ ఇంజినీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజినీరింగ్
బీబీఏ: లాజిస్టిక్స్, రిటైలింగ్ అండ్ ఇ-కామర్స్
బీఎస్సీ: నాటికల్ సైన్స్, షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్
డిప్లొమా: నాటికల్ సైన్స్
అర్హత: బీఎస్సీ, బీటెక్, డిప్లొమా కోర్సులకు ఇంటర్‌లో 60 శాతం మార్కులతో ఎంపీసీ గ్రూపు ఉత్తీర్ణులు అర్హులు. అలాగే పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. బీబీఏ కోర్సుకు 60 శాతం మార్కులతో ఇంటర్ అన్ని గ్రూపుల విద్యార్థులూ అర్హులే.

పీజీ

ఎంటెక్: నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజినీరింగ్, డ్రెడ్జింగ్ అండ్ హార్బర్ ఇంజినీరింగ్, మెరైన్ టెక్నాలజీ
ఎంబీఏ: ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, పోర్ట్ అండ్ షిప్పింగ్ మేనేజ్‌మెంట్
అర్హత: ఎంటెక్ కోర్సులకు సంబంధిత లేదా అనుబంధ బ్రాంచ్‌లో 60 శాతం మార్కులతో బీటెక్. ఎంబీఏ కోర్సులకు 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ.
పీజీ డిప్లొమా: మెరైన్ ఇంజినీరింగ్
అర్హత: బీఈ/బీటెక్ 50 శాతం మార్కులతో మెకానికల్ ఇంజినీరింగ్/ నావల్ ఆర్కిటెక్చర్.

దరఖాస్తులకు చివరి తేదీ: మే 18
పరీక్ష తేదీ: జూన్ 10
పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.
వెబ్‌సైట్: www.imu.edu.in

ప్రవేశం ఎలా?

ఈ సంస్థల్లోని సీట్లకు వివిధ మార్గాల్లో ప్రవేశం పొందవచ్చు. బీబీఏ కోర్సులకు సీయూఈటీ యూజీ/ఇంటర్ మార్కులతో అవకాశం కల్పిస్తారు. పీజీలో కొన్ని కోర్సులకు సీయూఈటీ పీజీ/ గేట్ స్కోరుతో అవకాశం ఉంటుంది. క్యాట్/ సీమ్యాట్/ మ్యాట్ స్కోరుతో ఎంబీఏ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సంస్థ నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఐఎంయూ సెట్)తోనూ అవకాశం కల్పిస్తారు. కొన్ని కోర్సులకు అకడమిక్ మార్కుల మెరిట్‌తోనూ చేర్చుకుంటారు.

ఐఎంయూ సెట్

యూజీ కోర్సుల ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ఇంగ్లిష్, జనరల్ ఆప్టిట్యూడ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో 10+2 స్థాయి ప్రశ్నలు వస్తాయి. ఎంబీఏ కోర్సులకు 120 ప్రశ్నలు ఉంటాయి. క్వాంటిటేటివ్ ఎబిలిటీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, వెర్బల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్ అంశాల్లో ప్రశ్నలు అడుగుతారు.

ఎంటెక్ కోర్సుల ప్రశ్నపత్రం 120 మార్కులకు ఉంటుంది. లాజికల్ రీజనింగ్, మ్యాథ్స్‌తోపాటు మెకానికల్ / నేవల్ ఆర్కిటెక్చర్ / మెరైన్ / సివిల్ వీటిలో ఏదో ఒక విభాగం నుంచి అభ్యర్థి జవాబులు రాయాలి. అన్ని పరీక్షలూ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. తప్పు సమాధానాలకు పావు మార్కు చొప్పున తగ్గిస్తారు.

ఐఎంయూ.. పీహెచ్‌డీ, ఎంఎస్ రిసెర్చ్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సులనూ అందిస్తోంది. వీటిలో ప్రవేశానికి 3 గంటల వ్యవధితో రెండు విభాగాల్లో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో పార్ట్-1లో 120 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు వస్తాయి. వీటిని రెండు గంటల్లో పూర్తిచేయాలి. పార్ట్-2లో గంట వ్యవధితో ఎస్సే ఉంటుంది. పరీక్షలో విజయవంతమైనవారికి ఇంటర్వ్యూ నిర్వహించి కోర్సులోకి తీసుకుంటారు.

కష్టపడాలనే స్వభావం, సముద్ర యానంపై ఆసక్తి ఉన్నవారు ఇండియన్ మారిటైమ్ వర్సిటీ, అనుబంధ సంస్థలందించే కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వవచ్చు.

ఎన్‌టీపీసీలో 152 కొలువులు

ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ) ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థుల ఎంపిక రెండు దశల్లో జరుగుతుంది. స్టేజ్-Iలో రాత పరీక్ష, స్టేజ్-2లో స్కిల్ టెస్ట్ ఉంటాయి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మొత్తం 152 ఖాళీల్లో.. మైన్ ఓవర్‌మ్యాన్-84, ఓవర్‌మ్యాన్ (మ్యాగజైన్)-7, మెకానికల్ సూపర్‌వైజర్- 22, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్-20, ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్-3, మైన్‌సర్వే-9, మైనింగ్ సర్దార్-7 పోస్టులు ఉన్నాయి.

- మైన్ ఓవర్‌మ్యాన్, ఓవర్‌మ్యాన్ (మ్యాగజైన్) పోస్టులకు మైనింగ్ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసవ్వాలి. ఓవర్‌మ్యాన్, ఫస్ట్‌ఎయిడ్ సర్టిఫికెట్లు ఉండాలి.
- మెకానికల్ సూపర్‌వైజర్ పోస్టుకు మెకానికల్/ ప్రొడక్షన్ ఇంజినీరింగ్ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
- ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ పోస్టుకు ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
- ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు 60 శాతం మార్కులతో మైనింగ్ డిప్లొమా పాసవ్వాలి. ఓవర్‌మ్యాన్, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు ఉండాలి.
- మైన్ సర్వే పోస్టుకు మైన్ సర్వే/మైనింగ్ ఇంజినీరింగ్/ మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసవ్వాలి.



- మైనింగ్ సర్దార్ పోస్టుకు ఇంటర్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. సర్దార్, ఫస్ట్‌ఎయిడ్ సర్టిఫికెట్లు ఉండాలి. ఈ పోస్టుల నిన్నటికీ ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో పాసయితే సరిపోతుంది. అన్ని పోస్టులకూ ఏడాది అనుభవం ఉండాలి.

అభ్యర్థుల వయసు దరఖాస్తు చివరితేదీ అయిన 05.05.2023 నాటికి 25 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఓబీసీ (నాన్ క్రీమీలేయర్) అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్ల మినహాయింపు ఉంటుంది.

దరఖాస్తు రుసుము రూ.300. ఎస్సీ, ఎస్టీ, ఎక్స్-సర్వీస్‌మెన్, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

రాతపరీక్ష: మల్టిపుల్ చాయిస్ విధానంలో 100 మార్కులకు ఉంటుంది. పరీక్ష వ్యవధి పోస్టును బట్టి గంట నుంచి రెండు గంటలు. ప్రతి ప్రశ్నకూ సమాన మార్కులు ఉంటాయి. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 40 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ అభ్యర్థులు 30 శాతం సంపాదించాలి. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను స్కిల్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు.

స్కిల్‌టెస్ట్: దీన్ని 100 మార్కులకు నిర్వహిస్తారు. సంబంధిత విభాగానికి సంబంధించిన ప్రశ్నలుంటాయి. దీంట్లో జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 40 శాతం, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ అభ్యర్థులు 30 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. రాత పరీక్షలో సంపాదించిన మార్కుల ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది. స్టేజ్-1, 2 పరీక్షలను రాంచీ, ఝార్ఖండ్ కేంద్రాల్లోనే నిర్వహిస్తారు. పరీక్ష వేదిక, చిరునామాలను అడ్మిట్ కార్డ్‌లో తర్వాత తెలియజేస్తారు.

గమనించాల్సినవి: దరఖాస్తు గడువు తేదీ నాటికి సంబంధిత విద్యార్హతలు, అనుభవం ఉన్నవాళ్లు మాత్రమే దరఖాస్తు చేయాలి.

- ఎంపికైన అభ్యర్థులను ఎన్‌టీపీసీకి చెందిన ఝార్ఖండ్, చత్తీస్‌గఢ్, ఒడిశాల్లోని కోల్ మైనింగ్ ప్రాజెక్టుల్లో ఎక్కడైనా నియమించవచ్చు. కాబట్టి దేశంలోని ఏ ప్రాంతంలోనైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి.
- ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు స్కిల్/ ఫిజికల్ టెస్ట్ సమయంలో సంబంధిత సర్టిఫికెట్లను సమర్పించాలి.
- రాత, స్కిల్ టెస్టుల్లో పాసైన అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 05.05.2023
వెబ్‌సైట్: http://www.ntpc.co.in/

జెనెటిక్ ఇంజినీరింగ్ ఇష్టమంటోంది..

మా అమ్మాయి పదో తరగతి చదువుతోంది. జెనెటిక్ ఇంజినీరింగ్ చదువుతానంటోంది. ఈ కోర్సు చదవాలంటే ఇంటర్‌లో ఏ గ్రూప్ తీసుకోవాలి?
- బి.ఎన్.బి.మోహన్

■ పదో తరగతి చదివే పిల్లలకు జెనెటిక్ ఇంజినీరింగ్ లాంటి టెక్నికల్ సబ్జెక్టుల మీద పూర్తి అవగాహన ఉండదు. వారు ఇటీవల చూసిన సినిమా ప్రభావంతోనో, చదివిన కథ ప్రభావంతోనో, అప్పుడే జరిగిన జెనెటిక్స్ తరగతి ప్రభావంతోనో అలా ఆలోచించే అవకాశం ఉంది. అమ్మాయి అదే ఆశయంపై కొన్ని సంవత్సరాల పాటు, అంతే ఇష్టంతో ఉంటే కచ్చితంగా ఆ కోర్సే చదివించండి. కానీ మనదేశంలో జెనెటిక్ ఇంజినీరింగ్ కోర్సు చదివినవారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా లేవు. ఈ కోర్సు చదివినవారికి విదేశాల్లో మంచి భవిష్యత్తు ఉంది.

జెనెటిక్ ఇంజినీరింగ్ కోర్సు చదవాలంటే ఇంటర్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ/ మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలు చదవాలి. కొన్ని ప్రైవేటు యూనివర్సిటీలు ఇంటర్ ఎంపీసీ చదివినవారికి కూడా ఈ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో జెనెటిక్ ఇంజినీరింగ్ కోర్సు అందుబాటులో లేదు. తమిళనాడు, దిల్లీ లాంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ కోర్సు పరిమిత కళాశాలల్లో/ యూనివర్సిటీల్లో మాత్రమే ఉంది. జెనెటిక్ ఇంజినీరింగ్‌లో ప్రవేశానికి ఆయా రాష్ట్రాలు/ యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశ పరీక్షలు రాయవలసి ఉంటుంది. ఈ కోర్సుకు పెద్దగా డిమాండ్ లేనందున ఇంటర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా కూడా ప్రవేశం పొందే అవకాశం ఉంది. చివరిగా మీఅమ్మాయి జెనెటిక్స్ కోర్సు మాత్రమే చదవాలని పట్టుపడితే ఇంటర్‌లో బైపీసీ, బీఎస్సీలో జెనెటిక్స్, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ లాంటి సబ్జెక్టులతో చదివించి, డిగ్రీ తరువాత తనకు నచ్చిన కోర్సు ఎంచుకోమని చెప్పండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

ఫ్యాక్ట్‌లో చేరతారా?

భారతదేశంలోనే మొదటి ఎరువుల కర్మాగారం.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్).. కేరళలోని కొచ్చిలో ఉంది. ఎరువుల తయారీ, మార్కెటింగ్‌లో ప్రత్యేకత సాధించిన ఈ సంస్థ 74 వివిధ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

సేల్స్, ప్రాసెస్, హ్యూమన్ రిసోర్స్, సివిల్, ఫిట్టర్ కమ్ మెకానిక్, క్రాఫ్ట్స్‌మ్యాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మొదలైన విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.

ఏ అర్హతలుండాలి?

1. సీనియర్ మేనేజర్ (సివిల్): సివిల్ ఇంజినీరింగ్‌పై కన్‌స్ట్రక్షన్ రంగంలో ఎగ్జిక్యూటివ్‌గా తొమ్మిదేళ్ల అనుభవం ఉండాలి. లేదా భారీ ఫెర్టిలైజర్/ కెమికల్/ పెట్రోకెమికల్ మెయింటెనెన్స్ విభాగంలో పనిచేసిన అనుభవం అవసరం.
2. సీనియర్ మేనేజర్ (హ్యూమన్ రిసోర్సెస్ అండ్ అడ్మినిస్ట్రేషన్): హెచ్‌ఆర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/లేబర్ వెల్ఫేర్/సోషల్ వర్క్‌లో పీజీ పాసవ్వాలి. పైన పేర్కొన్న విభాగాల్లో ఎగ్జిక్యూటివ్‌గా తొమ్మిదేళ్ల అనుభవం ఉండాలి. మేనేజర్ కేటగిరీ పోస్టులకు వయసు 45 సంవత్సరాలు మించకూడదు.
3. ఆఫీసర్ (సేల్స్): అగ్రికల్చర్ బీఎస్సీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. 26 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసు 26 సంవత్సరాలు.
4. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (కెమికల్): కెమికల్ ఇంజినీరింగ్ /పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ /కెమికల్ టెక్నాలజీ /పెట్రోకెమికల్ టెక్నాలజీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
5. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (ఎలక్ట్రికల్): ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లేదా ఎలక్ట్రికల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
6. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (ఇన్‌స్ట్రుమెంటేషన్): ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
7. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్): మార్కెటింగ్ మేనేజ్‌మెంట్/ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీజీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
8. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (ఫైనాన్స్): చార్టర్డ్ అకౌంటెన్సీ/ సీఎంఏ/ ఐసీడబ్ల్యూఏ పాసవ్వాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టులన్నింటికీ గరిష్ఠ వయసు 26 సంవత్సరాలు.
9. టెక్నీషియన్ (ప్రాసెస్): కెమికల్/ఇండస్ట్రియల్ కెమిస్ట్రీలో బీఎస్సీ డిగ్రీ లేదా కెమికల్ ఇంజినీరింగ్/ కెమికల్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ డిప్లొమా పాసై రెండేళ్ల అనుభవం ఉండాలి.

10. శానిటరీ ఇన్‌స్పెక్టర్: పదోతరగతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సులో డిప్లొమా పాసవ్వాలి. హాస్పిటళ్లు/ పరిశ్రమలు/ ప్రభుత్వ విభాగాల్లో ఐదేళ్ల పని అనుభవం ఉండాలి.
11. క్రాఫ్ట్స్‌మ్యాన్ (ఫిట్టర్ కమ్ మెకానిక్): పదోతరగతి పాసై.. ఫిట్టర్/ మెకానిక్ నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ఉండాలి. భారీ ఫెర్టిలైజర్/ కెమికల్/ పెట్రోకెమికల్ పరిశ్రమలో రెండేళ్ల పని అనుభవం అవసరం.
12. క్రాఫ్ట్స్‌మ్యాన్ (ఎలక్ట్రికల్): పదో తరగతి పాసై.. ఎలక్ట్రీషియన్‌గా నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ఉండాలి. పెర్టిలైజర్/ కెఇకల్/ పెట్రో కెమికల్/ ఎలక్ట్రికల్ పవర్ జనరేషన్ ప్లాంట్‌లో రెండేళ్ల పని అనుభవం అవసరం.
13. క్రాఫ్ట్స్‌మ్యాన్ (ఇన్‌స్ట్రుమెంటేషన్): పదో తరగతి పాసై.. ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ఉండాలి. భారీ పరిశ్రమల్లో రెండేళ్లు పనిచేసిన అనుభవం అవసరం.
14. రిగ్గర్ అసిస్టెంట్: పదో తరగతి పాసవ్వాలి. మెటీరియల్స్ హ్యాండ్లింగ్, రిగ్గింగ్ ఉద్యోగాల్లో ఐదేళ్ల అనుభవం అవసరం.
✦ టెక్నీషియన్ పోస్టులన్నింటికీ గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.

ఎంపిక ఇలా

పోస్టును బట్టి సీబీటీ/ ప్రాక్టికల్ టెస్ట్/ షార్ట్‌లిస్టింగ్/ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేస్తారు.
✦ 1, 2 పోస్టులకు అర్హతల ఆధారంగా షార్ట్‌లిస్టును తయారుచేసి.. అర్హులకు కొచ్చిలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
✦ పోస్ట్ నంబర్ 3కి సీబీటీ, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పరీక్ష దిల్లీ, హైదరాబాద్, చెన్నై, తిరువనంతపురం, కొచ్చిల్లో.. పర్సనల్ ఇంటర్వ్యూ కొచ్చిలో జరుగుతుంది.
✦ 4-8 పోస్టులకు అభ్యర్థులను సీబీటీ, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
✦ 9, 10 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక సీబీటీ ఆధారంగా ఉంటుంది.
✦ 11-13 పోస్టులకు అభ్యర్థులను సీబీటీ, స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
✦ 14 పోస్టుకు అభ్యర్థుల ఎంపిక ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా ఉంటుంది.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)

దీంట్లో రెండు పార్ట్‌లు ఉంటాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో.. ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. మేనేజర్ (3-8) పోస్టులకు పరీక్ష వ్యవధి 120 నిమిషాలు. పార్ట్-1లోని 60 ప్రశ్నల్లో.. మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ (40), జనరల్ ఇంగ్లిష్ (10), జనరల్ నాలెడ్జ్ (10) ఉంటాయి. కరెక్టు సమాధానానికి 1 మార్కు. ప్రతి తప్పు సమాధానానికి 0.33 మార్కులు తగ్గిస్తారు.
✦ పార్ట్-2లో టెక్నికల్ ఆప్టిట్యూడ్/ సబ్జెక్టు పరిజ్ఞానంపై 60 ప్రశ్నలుంటాయి. సరైన సమాధానానికి 1.5 మార్కులు. తప్పు రాస్తే అర మార్కు తగ్గిస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 16.05.2023
వెబ్‌సైట్:
https://fact.co.in/home/DynamicPages?MenuId=90

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

సంస్థ: క్లౌడ్ కౌన్సెలేజ్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: మే 12
అర్హతలు: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/d4edb6

వెబినార్ ఈవెంట్ ప్లానింగ్

సంస్థ: కొరిజో ఎడ్యుటెక్
స్టైపెండ్: నెలకు రూ.1,000-10,000
దరఖాస్తు గడువు: మే 12
అర్హతలు: ఫేస్‌బుక్ మార్కెటింగ్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్, సేల్స్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/5b3d67

అకౌంటింగ్/ఫైనాన్స్ అకడ మిక్ అసైన్‌మెంట్స్ రైటింగ్

సంస్థ: మై మెగామైండ్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: మే 12
అర్హతలు: అకౌంటింగ్/ ఫైనాన్స్ అకడ

వర్క్ ఫ్రమ్ హోమ్

మిక్ అసైన్‌మెంట్స్ రైటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/524f4b

హైదరాబాద్‌లో

డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆఫీసర్

సంస్థ: వియ్‌మేక్‌స్కాలర్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మే 11
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/35b330

టెలికాలింగ్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: మే 11
అర్హతలు: టెలికాలింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/64f9bf

నోటిఫికేషన్స్

ఇండియన్ నేవీలో ఎస్ఎస్‌సీ ఆఫీసర్‌లు

కేరళ రాష్ట్రం ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ)లో 2024, జనవరి నుంచి ప్రారంభమయ్యే షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కోర్సులో ప్రవేశాలకు సంబంధించి అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి ఇండియన్ నేవీ ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
★ జనరల్ సర్వీస్: 50 ★ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్: 10 ★ నావల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్: 20 ★. పైలట్: 25 ★ లాజిస్టిక్స్: 30 ★ నావల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్: 15 ★ ఎడ్యుకేషన్: 12 ★ ఇంజినీరింగ్ బ్రాంచ్ (జనరల్ సర్వీస్): 20 ★ ఎలక్ట్రికల్ బ్రాంచ్ (జనరల్ సర్వీస్): 60
మొత్తం ఖాళీలు: 227.
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీతో పాటు నిర్దిష్ట శారీరక/ వైద్య ప్రమాణాలు.
ప్రారంభ వేతనం: నెలకు రూ.56100, ఇతర అలవెన్సులు.
ఎంపిక: విద్యార్థులతో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-05-2023.
వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/

ప్రభుత్వ ఉద్యోగాలు

నిట్ పట్నాలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పట్నా.. రెగ్యులర్ ప్రాతిపదికన 19 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత ఇంజినీరింగ్ విభాగంలో డిప్లొమా, డిగ్రీ.
దరఖాస్తు రుసుము: రూ.400. ఎస్సీ/ ఎస్టీ కేటగిరీలకు రూ.200, దివ్యాంగులకు ఫీజు మినహాయింపు ఉంది.
ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ట్రేడ్ టెస్ట్/ స్కిల్ టెస్ట్, ఎంసీక్యూ టెస్ట్, డిస్క్రిప్టివ్/ షార్ట్ ఆన్సర్ టెస్ట్ ఆధారంగా.
ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు చివరి తేదీ: 16-05-2023.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 18-05-2023.
దరఖాస్తు పత్రాల సమర్పణకు చివరి తేదీ: 25-05-2023.
వెబ్‌సైట్: https://www.nitp.ac.in/

అంబేడ్కర్ వర్సిటీలో సర్టిఫికెట్ కోర్సు

శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, విద్యా విభాగం 2023-2024 విద్యా సంవత్సరానికి ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 50
వ్యవధి: ఆరు నెలలు **అర్హత:** 10వ తరగతి
బోధనా మాధ్యమం: ఇంగ్లిష్/ తెలుగు.
కోర్సు ఫీజు: రూ.5000.
ప్రవేశం: అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ లేదా యూనివర్సిటీ కార్యాలయంలో రూ.250 చెల్లించి దరఖాస్తు ఫారం హార్డ్ కాపీని పొందవచ్చు.
**దరఖా